రక్తదాన శిబిరం

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 12: హరితేజ సేవాదళం ఆధ్వర్యంలో అఖిల గాండ్ల తెలికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ స్వప్న దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకొని శనివారం పట్టణంలోని జననీ వలంటరీ బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా మంచిర్యాల పట్టణ మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేశ్ హాజరయ్యారు. రక్త దాతలకు జననీ వలంటరీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రూ.లక్ష ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించడం సంతోషకరమన్నారు. అఖిల గాండ్ల కుల తెలికులసంఘం జిల్లా అధ్యక్షుడు లెక్కల విజయ్ బాబు, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు వెన్నంపల్లి సతీశ్, శ్రీపతి, సదాశయ ఫౌండేషన్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత భోజనం

బెల్లంపల్లి, ఏప్రిల్ 13 : బెల్లంపల్లి శాఖ కాళోజీ గ్రంథాలయంలో శనివారం పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచితంగా భోజనం అందించారు. మాజీ కౌన్సిలర్ తోడే వంశీకృష్ణారెడ్డి స్మారకార్థం కుటుంబసభ్యులు ఎన్ఆర్ఐ తోడే వెంకటకృష్ణారెడ్డి, తల్లి తోడే పద్మారెడ్డి సహకారంతో భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి ఎన్జీ వో అన్నదాత ప్రాజెక్ట్ బ్రాంచ్ మేనేజర్ హన్మాండ్ల మధుకర్, సభ్యులు పీక లక్ష్మణ్, సన్నీయాదవ్, దుగుట బలరాం తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఆయిన తోట రాజమని, భర్త: జనార్దన్, వయస్సు: 33 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం. 21-312/3, తిరుమలగిరి కాలనీ, మంచిర్యాల, మం॥ మంచిర్యాల, జిల్లా: మంచిర్యాల, ఆదేశానుసారంతో తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఇంటి నివాస స్థలంమునకు సంబంధించి ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెం॥ 4368/2014, తేది. 12-02-2014, సబ్ రిజిస్ట్రార్ మంచిర్యాల, జిరాక్స్ నిమిత్తం తీసుకెళ్లగా మంచిర్యాల మార్కెట్ ఏరియాలో ఇట్టి ఒరిజినల్ లింకు దస్తావేజు పోయినది, నా క్లయింట్ ఇట్టి దస్తావేజు దొరకడానికి అన్ని ప్రయత్నాలు చేసినా దొరకకుండా పోయినది.

నా క్లయింట్ ఇట్టి స్థలముపై బ్యాంక్ లోన్ Piramal Capital & Housing Finance Limited, బ్రాంచ్ మంచిర్యాల గారి వద్ద హౌసింగ్ లోన్ నిమిత్తం సంప్రదించియున్నారు. కావున ఇట్టి దస్తావేజు ఎవరికైనా దొరికిన, ఏదైనా అక్షేపణలు ఉన్నా, ఏవైనా క్లెయిమ్లు, చార్జీలు ఉన్న యెడల ఈ దిగువ అడ్రస్కు ప్రకటన తేదీ నుండి 7 రోజులలో అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియపరుచగలరు. ఆస్తి వివరాలు: సర్వే నం॥ 233 (ప్రోసీడింగ్ ప్రకారము సర్వే నం॥ 233/1 గా కలదు) గర్మిళ్ల గ్రామం, మంచిర్యాల మున్సిపాలిటి, మంచిర్యాల మండలం, మంచిర్యాల జిల్లా, ప్లాటు నం. 422, స్థల విస్తీర్ణం: 200 చ॥గ॥ల, హద్దులు: తూర్పు: విక్రయదారు భూమి, పడమర: 30 ఫీట్ల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నం. 421, దక్షిణం: ప్లాటు నం. 423.

తేది: 12-04-2024 మంచిర్యాల

Sd/- **VODNALA SATYANARAYANA PUDARI SRIKAR,** Advocates
H.No.4-23, Opp:Laxmi Theatre, Mancherial
Cell No. 9849652083

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

CHANGE OF NAME

I, SIDDIQUI SHAFIYA MOHMAD EJAJ AHMED (Old Name) D/o. MOHMAD EJAZ AHMED SIDDIQUI R/o.H.No.C-2-2-333, Ambedkar Nagar, Adilabad, Is hereby Declare that hence I Shall Known as **"SHAFIYA SIDDIQA"** (New name) As per SSC Memo And others. Holding Indian Passport No. S1256374, Dt. 14-02-2018 to 13-02-2023 Issued At Hyderabad. hence declared.

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

- డిప్యూటీ రేంజ్ అధికారి ప్రమోద్‌కుమార్
- అగ్నిప్రమాదాల నివారణపై ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులకు అవగాహన

దండేపల్లి : తాళ్లపేటలో అవగాహన కల్పిస్తున్న డీఆర్వో ప్రమోద్‌కుమార్

జైపూర్ : ముదిగుంటలో మాట్లాడుతున్న ప్లాంటేషన్ మేనేజర్ సురేశ్‌కుమార్

దండేపల్లి, ఏప్రిల్13: అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజ్ అధికారి ప్రమోద్‌కుమార్ అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో శనివారం ఉపాధి కూలీలకు రేంజ్ అధికారి ఆదేశాల మేరకు అడవి సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవిలోకి వెళ్లినప్పుడు బీడీలు, సిగరెట్‌లు కాల్చి పారేయడం, ఇప్ప పువ్వు సేకరణలో చెట్టు కింద మంటలను అంటించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో గోవింద్, ఎఫ్‌బీవో అమృత్‌రావు, బేస్ క్యాంప్ సిబ్బంది, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి

జైపూర్, ఏప్రిల్ 13: అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ముదిగుంటలో శనివారం అగ్ని ప్రమాదాల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అడవుల్లోకి వెళ్లిన వారి నిర్లక్ష్యంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, పర్యావరణానికి మేలు చేసే చెట్లు, మొక్కలు, వన్యప్రాణులు అంతరించి పోతున్నాయని తెలిపారు. అడవులు, ప్లాంటేషన్లలో మంటలు అంటుకుంటే అటవీ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మణ్, ఫీల్డ్ సూపర్ వైజర్లు, రాజేశ్, శ్రీనివాస్, వాచర్‌లు శంకర్, సాయి కిరణ్, లచ్చన్న, ఓదెలు, రాకేశ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డబ్బా, ఆడేపల్లి గ్రామాల్లో పోలీసుల కవాతు

డబ్బా గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 13 : రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించేందుకు పోలీసులు కేంద్ర బలగాలతో డబ్బా, ఆడేపల్లి గ్రామాల్లో శనివారం కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

ముమ్మరంగా బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

వంతెన కింద తనిఖీలు చేస్తున్న బాంబ్ స్క్వాడ్

వేమనపల్లి, ఏప్రిల్ 13 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం వేమనపల్లి నుంచి కల్లెంపల్లి వరకు గల ప్రధాన రహదారిలో కల్వర్టులు, బ్రిడ్జీలను నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలం మహారాష్ట్ర సరిహద్దులో మావోయిస్టుల కదలికలు ఉండడం ప్రాణహిత నది దాటి మండలంలోకి వచ్చే అవకాశాలున్నందున ముందస్తుగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని సూచించారు.

వ్యాపారులకు తైబజార్ రద్దు

మంచిర్యాలటౌన్ , ఏప్రిల్ 13: మంచిర్యాల పట్టణంలో కూరగాయల వ్యాపారులకు తైబజార్ రుసుం వసూలును నిలిపివేస్తున్నట్లు ఎమ్మెల్యే పీఎస్సార్ ప్రకటించిన నేపథ్యంలో కూరగాయల వ్యాపారులు శనివారం ఎమ్మెల్యే పీఎస్సార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెట్లో సమావేశమైన వ్యాపారులు తైబజార్ రుసుం రద్దుతో తమకెంతో ఆర్థిక వెసులుబాటు ఉంటుందని, ఇందుకోసం కృషిచేసిన ఎమ్మెల్యేకు తామంతి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో చిరుజల్లు

వాంకిడి,ఏప్రిల్ 13 : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఖమాన, ఖైరిట్, జంబుల్‌ధారి, ఆర్లి, మర్కగూడ, బంబార తదితర గ్రామాల్లో శనివారం ఉదయం చిరుజల్లులతో వర్షం కురిసింది. దీంతో కొన్ని రోజులుగా వేడిగా ఉన్న వాతావరణం కొంత చల్లబడడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

మిత్ర బృందం ఆర్థిక సాయం

బాధితుడికి నగదును అందజేస్తున్న మిత్ర బృందం సభ్యులు

మందమర్రి, ఏప్రిల్ 13: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 3వ జోన్ కాలనీ 7, 8వ వార్డులకు చెందిన మేకల శ్రీనివాస్, ఠాకూర్ ప్రతాప్ సింగ్, కల్వల శ్రీనివాస్ అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందుకు గురయ్యారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మిత్ర బృందం సభ్యులు శనివారం బాధితులు ఇంటికి వెళ్లి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదును అందజేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం

సహాయం అందజేస్తున్న సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు

కాసిపేట, ఏప్రిల్ 13 : కాసిపేట మండలంలోని మల్కేపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిర్వాసితులైన బాధితులకు మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇల్లుతో పాటు సామగ్రి దగ్ధమై నష్టపోయిన బాధిత కుటుంబానికి మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తమ వంతు సహాయంగా రూ.5000 నగదు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ మేరకు సీఐ, ఎస్ఐకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 13: బెల్లంపల్లి పట్టణంలోని కాల్‌టెక్స్ ప్రాంతంలో గల మహ్మద్ ఉబేద్ ఇంట్లో నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు టూటౌన్ ఎస్ఐ డి రమేశ్ తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని మహ్మద్ ఉబేద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యాన్ని ఎవరు కొనుగోలు చేసినా, అక్రమంగా ఇతర ప్రాంతాల్లో అమ్మేందుకు ప్రయత్నించినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ రమేశ్ హెచ్చరించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 13: చోరీ కేసులో తప్పించుకొని తిరుగుతున్న మరొక నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ అన్నారు. శనివారం వారు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 6న రాంనగర్‌కు చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి బొప్పు మల్లేశ్‌ను ఆటోలో కిడ్నాప్ చేసి బెదిరించి రూ.4వేలు, వాచీ చోరీ ఎత్తుకెళ్లారు. ఈ కేసులో చెన్నూరి రవిని ఈ నెల 8న అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ఆండాలమ్మ కాలనీకి చెందిన ధారంగుల రాజకుమార్ తప్పించుకోగా శనివారం ఏసీసీ క్వారీ ఏరియాలో పటుకున్నారు. అతని వద్ద రూ 2వేలను అతని వద్ద నుంచి రికవరీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. రాజుకుమార్‌పై గతంలో మర్డర్‌కేసు, కొట్లాట కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

తోటి ఉద్యోగి ఆత్మహత్యకు కారణమైన ఒకరి అరెస్ట్

జన్నారం, ఏప్రిల్ 13 : కడెం ప్రాజెక్టు ఈఈ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ తోకల రాకేశ్ ఆత్మహత్యకు కారణమైన నిందితుడు లింగాల ప్రభాకర్‌ను శనివారం అరెస్ట్ చేసినట్లు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. గత నెల 14న రాకేశ్ పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మార్చి 16న మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కడెం ఈఈ కార్యాలయంలో పనిచేస్తున్న సహ ఉద్యోగులైన సూపరింటెండెంట్ లింగాల ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు. ప్రభాకర్ పరారీలో ఉండగా శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ బైఠాయింపు

సాయికృష్ణ ఇంటి ఎదుట బైఠాయించిన శైలజ

మందమర్రి, ఏప్రిల్ 13: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన శైలజ శనివారం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ భవానీ కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు ఆడెపు సాయికృష్ణ ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ తన మొదటి భర్త గణేశ్ విశ్వేశ్వర్‌రావు 2020లో కరోనా సమయంలో తన మృతి చెందాడని తెలిపింది. ఫేస్‌బుక్ ద్వారా బంధువునంటూ అంతకు ముందే పరిచయం చేసుకున్న సాయికృష్ణ తనకు అండగా ఉంటానని మాట ఇచ్చాడని తెలిపింది. కొద్దిరోజుల తర్వాత గోదావరిఖనిలోని అన్నపూర్ణ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని తనతో సహజీవనం చేశాడని చెప్పింది. తన చెల్లెలు మరిది సమక్షంలో ఇంట్లోనే గుట్టుగా పెండ్లి చేసుకుని కాపురం సాగించాడని వాపోయింది. సాయికృష్ణ తనను వారి ఇంట్లో తల్లిదండ్రులకు స్నేహితురాలిగా పరిచయం చేశాడని, పెళ్లి విషయం చెప్పలేదని ఆరోపించింది. కొన్ని రోజులుగా పెళ్లి విషయాన్ని తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదంటూ తనకు దూరంగా ఉంటున్నాడని తన ఫోన్ నంబర్‌ను కూడా బ్లాక్ చేశాడని ఆమె వివరించింది. సాయికృష్ణ పై గోదావరిఖని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినా ఒప్పుకోలేదని చెప్పింది. ఇక్కడికి వచ్చి మరో పెండ్లి చేసుకునేందుకు యత్నిస్తున్నాడని ఈ విషయమై మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. గోదావరిఖని స్టేషన్‌లో కేసు నడుస్తుండగానే ఇక్కడికి వచ్చి ఇబ్బంది పెడుతున్నదని ఆరోపిస్తూ శైలజపై మందమర్రి పోలీసులకు సాయికృష్ణ ఫిర్యాదు చేశాడు. ఇరువురి ఫిర్యాదులపై విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏఎస్ఐ వెంకన్న

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 13: సైబర్ నేరగాళ్ల మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఏఎస్ఐ వెంకన్న గౌడ్ అన్నారు. శనివారం పాతమంచిర్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ అంబాసిడర్ ప్లాట్ఫామ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు మాళవి దేవి అధ్యక్షతన అంబాసిడర్ బ్యాడ్జిధారణ కార్యక్రమం నిర్వహించారు. సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫారం ద్వారా ఆన్‌లైన్‌లో నేర్చుకున్న అనేక విషయాలు తోటి విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. సెల్‌ఫోన్ అతిగా వాడకూడదని తెలిపారు. అంబాసిడర్‌గా ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లవి, మంజుల, సత్తేంద్రకుమార్ గారు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణే ధ్యేయం

వేడుకల్లో పాల్గొన్న నాయకులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 13 : ప్రభుత్వరంగ విద్యారంగ సంస్థల పరిరక్షణే ధ్యేయంగా యూటీఎఫ్ కృషి చేస్తుందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయం సమీపంలో రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ వార్షికోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకులాల కోకన్వీనర్ నరేశ్, సంఘం ప్రతినిధులు రమేశ్, నయీం, సుచరిత, మానస, సాయి, కృష్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మ రక్షణ

కరాటే ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

హాజీపూర్, ఏప్రిల్ 13 : కరాటే, కర్ర సాముతో విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యం పెంపొందించుకోవచ్చునని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు అన్నారు. శనివారం దొనబండ గ్రామంలో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఆత్మరక్షణ నైపుణ్య ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయుడు సర్టిఫికెట్లతో పాటు ఆరెంజ్, ఎల్లో బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు రమేశ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీపీ మండల్‌కు నివాళి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 13: బీపీ మండల్ 42వ వర్ధంతి ని తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో శనివారం బీపీమండల్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షుడు జిల్లా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి బీపీ మండల్ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయడంలో కాంగ్రెస్, బీజేపీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా బీసీల డిమాండ్లను నెరవేర్చేందుకు జాతీయ పార్టీలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షుడు వైద్య భాస్కర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టాల మల్లేశ్, ఉపాధ్యక్షుడు పెద్దపల్లి సూరన్న, బియ్యాల సత్తయ్య, కోశాధికారి సల్ల విజయ్ కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆకుతోట పద్మాదేవి, ప్రధాన కార్యదర్శి నాగలక్ష్మి, శైలజ, గుమ్మల శ్రీనివాస్, సీనియర్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో బీసీ కుల జనగణన చేపట్టాలి

మాట్లాడుతున్న రాజేశం

మందమర్రి, ఏప్రిల్ 13 : జాతీయ స్థాయిలో బీసీ కుల జనగణన చేపట్టాలని బీసీ ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాజేశం, మండల నాయకుడు పోలు శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా బీసీలను చైతన్య పరచి హక్కుల సాధనకు పోరాడేందుకు మంచిర్యాలలో ఈ నెల 7న చేపట్టిన చైతన్య ఈ నెల 15న మందమర్రి మార్కెట్‌కు చేరుకుంటుందన్నారు. అదే రోజు ముగింపు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముగింపు సభకు సీనియర్ జర్నలిస్టు పాదం యాదగిరి, ప్రొఫెసర్ మురళీమనోహర్, బీసీ కులాల తత్వవేత్త, అడ్వకేట్ పేరం అలేఖ్యలు హాజరవుతారని తెలిపారు. బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ ఐక్య వేదిక సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, కొండయ్య, నామని ముత్తయ్య, నర్సోజీ తదితరులు పాల్గొన్నారు.

అడ్డుకట్ట తొలగించి..సాగునీరందించి..

- గొల్లవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతుల సమస్య పరిష్కరించిన ఎస్ఐ రామారావు

గొల్లవాగు ప్రాజెక్ట్ కాలువలో ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేసిన రైతులు

అడ్డుకట్ట తొలగించాలని రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామారావు

భీమారం, ఏప్రిల్ 13 : భీమారం శివారు ప్రాంతంలో ఉన్న గొల్లవాగు ప్రాజెక్ట్ కాలువ ద్వారా కొన్ని రోజులుగా సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న రైతుల సమస్యను ఎస్ఐ రామారావు పరిష్కరించారు. ఈ ప్రాజెక్టు కింద భీమారం, అర్కపల్లి, పోలంపల్లి, ఎల్కేశ్వరం, ఎల్‌బీపేట్, మద్దికల్, కొత్తపల్లి గ్రామాల్లోని ఆయకట్టు కింద రైతులు వరి సాగు చేస్తున్నారు. భీమారం, అర్కపల్లి శివారు రైతులు కాలువకు అడ్డుగా సిమెంట్, ఇసుక బస్తాలు వేసి నీటిని వారి పొలాలకు తరలిస్తున్నారు. దీంతో కొన్ని రోజులుగా కొత్తపల్లి, మద్దికల్, ఎల్కేశ్వరం, ఎల్‌బీపేట్, పొలంపల్లిలోని చివరి ఆయకట్టుకు సాగునీరందడం లేదు. ఈ విషయంపై రైతులు ఎస్ఐ రామారావుకు తెలుపగా ఆయన వెంటనే స్పందించి ఏఈ శశాంక్‌తో మాట్లాడారు. పోలీసులను పంపించి కాలువలో అడ్డుకట్టలను తొలగించారు. ఎస్ఐకి మద్దికల్, ఎల్కేశ్వరం, ఎల్‌బీపేట్, పోలంపల్లి, కొత్తపల్లి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి

ఆదర్శనీయుడు డా.బీఆర్ అంబేద్కర్

రక్తదానం చేసిన కార్మికులకు ప్రశంసా పత్రాలు ఇస్తున్న జీఎం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 13 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శనీయుడని శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఆర్కే 8 కాలనీలోని సింగరేణి దవాఖానలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ సేవా ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జీఎం ప్రారంభించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. రక్తదానం చేసిన 80 మంది యువ కార్మికులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, డీవైసీఎంవో డాక్టర్ రమేశ్ బాబు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డేగల ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి లక్ష్మణ్, నక్క సుమన్, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజునాయక్, కోశాధికారి మురళి, ఆర్గనైజింగ్ కార్యదర్శి కుక్క వాసు, నాయకులు నర్సింగారావు, వెంకటేశ్, నరేశ్, పెద్దయ్య, పృథ్వీ, తిరుపతి, శ్రావణ్, విక్కీ, రాజ్‌కుమార్, బాలాజీ, వెంకటేశం పాల్గొన్నారు.

జైపూర్ ఎస్టీపీపీలో..

రక్తదానం చేస్తున్న ఉద్యోగులను అభినందిస్తున్న అధికారులు

జైపూర్, ఏప్రిల్ 13: జైపూర్‌లోని సింగరేణి విద్యుత్ కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆడిటోరియంలో